
# మేడారంలో ముమ్మరంగా పనులు..!!

- ప్రజలు.. దైవదర్శనానికొచ్చె భక్తులు ఆరోగ్యమె లక్ష్యం..
- ఈ ఏరియాను కుదిపేసిన ఈదు రగాల్లు, వడగండ్లవాన..
- మేడారం,,ఊరట్టం లొపర్యటిం చిన డి పి ఓ వెంకయ్య..
- ఊపిరిపీల్చుకున్న ఈ ఏరియ ప్రజలు..



8

DD9 వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం 22-03-2026




# ప్రకృతి సోయగాల నిలయం

# ములుగు అభయారణ్యం

పస్రా నుంచి తాడ్వాయి వరకు పచ్చని అడవుల అందాలు

ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా అడవులు ప్రకృతి సోయగాలకు నిలయంగా నిలుస్తున్నాయి. ముఖ్యంగా పస్రా నుండి తాడ్వాయి వరకు విస్తరించిన అభయారణ్యం పర్యాటకులను ఆకట్టుకుంటోంది. రోడ్డువెంబడి పచ్చని చెట్లు, అటవీ అభివృద్ధి పనులతో అలరారుతున్న ఈ ప్రాంతం, సందర్శకులకు ఆహ్లాదకర అనుభూతిని కలిగిస్తోంది. మొండ్యాలతొగు, జలగలంచ వంటి వాగులు 24 గంటలు జీవనదుల్లా గలగల పారుతూ పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. ముఖ్యంగా గౌరారం వాగు తన సహజ సౌందర్యంతో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

6

- గలగల పారే వాగులు పర్యాటకులకు ప్రత్యేక ఆకర్షణ
- మనసు దోచే గౌరారం వాగు సహజ సౌందర్యం
- అటవీ మధ్య వనకుటీరాలు ప్రశాంత విహారానికి అద్భుత స్థలం
- ఔషధ మొక్కలు, జీవ వైవిధ్యం
- ప్రకృతికి నిలువెత్తు నిదర్శనం
- దామెరవాయి రాతిగుహలు రాతియుగం జ్ఞాపకాలు
- సూరగుండయ్య గుట్టల్లో అద్భుత గుహలు

ఏటూరునాగారంక్రైం డిడి9వార్త మార్చి 21

# 23న ఐటీడీఏలో ప్రజావాణి!!

- దీనిపరిధిలొని గిరిజన లబ్దిదా రులు దరఖాస్తులు చేసుకోవా కవాలి,,,,
- ములుగుకలెక్టర్ కార్యాలయం లొ గ్రీవెన్స్ డె వలెనె..

9



## ఆశల పల్లకిలో
# ఆశ వర్కర్లు

- పరిష్కారానికి నోచుకోని సమస్యలు
- బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు రూ.18,000/-ల ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలి

3








# ఆశల పల్లకిలో ఆశ వర్కర్లు

- **పరిష్కారానికి నోచుకోని సమస్యలు**
- **అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు రూ.18,000/-ల ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలి**
- **సమస్యల పరిష్కారం కోసం ఎన్ హెచ్ ఎం కు సరిపడా నిధులు కేటాయించాలి**






**డి డి 9 వార్త, ములుగు :**

తెలంగాణ రాష్ట్రంలో సుమారు 28 వేల మంది ఆశా వర్కర్లు గత 20 సంవత్సరాల నుండి పేద ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్నారు. వీరంతా మహిళలు, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారే అత్యధికులున్నారు. నేటికి వీరికి ఎలాంటి చట్టబద్ధ సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం గ్యారెంటీ ఫిక్సిడ్ వేతనం కూడా ఇప్పటివరకు నిర్ణయం చేయలేదు. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం 2023 సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 9 వరకు 15 రోజులు రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్లు నిరవధిక సమ్మె చేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చింది. అనంతరం వచ్చిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటింది. ఈ కాలంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చింది. అయినా నేటికి వేతనాలు పెంచలేదు. 50 లక్షల ఇన్సూరెన్స్, 50వేల మట్టి ఖర్చులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర హామీలు ఇచ్చినా, ఇంకా అమలు చేయటం లేదు. పి.ఆర్.సి. ఎరియర్స్, లెప్రసీ, పల్స్‌పోలియో, ఎలక్షన్ డ్యూటీ డబ్బులు సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉంటున్నాయి. వీటికి తోడు పారితోషికాలు కూడా ప్రతి నెలా రావటం లేదు. దీంతో ఆశా వర్కర్లు అనేక ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఇంకా అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయి. వీటన్నింటినీ పరిష్కరించే విధంగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఎన్ హెచ్ ఎం కు నిధులు పెంచాలని ఆశా వర్కర్లు కోరుతున్నారు. కావున పై సమస్యలు పరిశీలించి పరిష్కరించాలని కోరుతున్నాము.

**డిమాండ్స్:**

1. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు రూ.18,000/ల ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలి. ఇతర సమస్యలు పరిష్కరించే విధంగా ఎన్ హెచ్ ఎం కు సరిపడా నిధులు కేటాయించాలి.
2. జనవరి, ఫిబ్రవరి రెండు నెలల పారితోషికాలు వెంటనే చెల్లించాలి.
3. ఆశాలకు కేంద్ర ప్రభుత్వం పెంచిన రూ.1500/ల పారితోషికాలను వెంటనే అమలు చేయాలి.
4. 2021 జూలై నుండి డిసెంబర్ వరకు 6 నెలల పి.ఆర్.సి. ఎరియర్స్ వెంటనే చెల్లించాలి.
5. 2022 నుండి 2025 వరకు నాలుగు సంవత్సరాల లెప్రసీ సర్వే డబ్బులు, పల్స్ పోలియో, ఎలక్షన్ డ్యూటీ పెండింగ్ డబ్బులు చెల్లించాలి. ఎగ్జామ్ డ్యూటీలకు డబ్బులు చెల్లించాలి.
6. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం 50 లక్షల ఇన్సూరెన్స్, 50వేల మట్టి ఖర్చులకు వెంటనే జి.ఓ. లు ఇవ్వాలి.
7. పి.ఎఫ్., ఇ.ఎస్.ఐ.. సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలి.
8. ఎ.ఎన్.ఎం. జి.ఎన్.ఎం. ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశా వర్కర్లకు ప్రమోషన్ సౌకర్యం వెంటనే నిర్ణయించాలి.
9. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఆదివారం మరియు పండుగలకు సెలవులు నిర్ణయిస్తూ ఉత్తర్వులు జారీ.
10. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఎ.ఎస్.సి., పి.ఎన్.సి. తదితర టార్గెట్స్ ను రద్దు చేస్తూ సర్క్యులర్ జారీ చేయాలి.
11. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు చెల్లించాలి. ఇస్తున్న పారితోషికాల్లో సగం పెన్షన్ నిర్ణయించాలి.
12. సంవత్సరానికి 20 రోజులు వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు, 6 నెలలు వేతనంతో కూడిన మెడికల్ సెలవులివ్వాలి.
13. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ప్రసూతి సెలవులు కల్పిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలి.
14. ఆశాలతో ఎన్ సి డి ఆన్లైన్ పని చేయించకూడదు. స్పూటమ్ డబ్బాలు మోయించకూడదు.
15. పూనమ్ క్లాత్ తో కూడిన క్వాలిటీ యూనిఫాం సప్లై చేయాలి.
16. ఆశాలు చేస్తున్న పారితోషికం లేని పనులన్నింటిని గుర్తించాలి.
17. ప్రభుత్వ అన్ని ఆస్పత్రుల్లో ఆశాలకు ప్రత్యేకంగా రెస్టు రూమ్లు ఏర్పాటు చేయాలి.
18. ఆశాలకు పనిభారం తగ్గించాలి. పారితోషికం లేని పనులు చేయించకూడదు.
19. ఆశాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటిని అమలు చేయాలి.

## నిధుల కేటాంపులు కాదు.. సమర్థవతమైన అమలే అసలు సవాల్ - అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.చింత ఎల్లస్వామి

**జనగామ మార్చి 21(డిడి 9 వార్త )బ్యూరో**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్ సుమారు ₹3.24 లక్షల కోట్ల వ్యయంతో సంక్షేమం మరియు అభివృద్ధి మధ్య సమతుల్యత సాధించేందుకు రూపొందించబడింది. డా. చింత ఎల్లస్వామీ అసిస్టెంట్ ప్రొఫెసర్ సమ్మక సారక్క ట్రైబల్ సెంట్రల్ యూనివర్సిటీ ములుగు. బడ్జెట్ పై విశ్లేషంచారు తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల అభివృద్ధికి గణనీయమైన నిధులు కేటాయించడం ద్వారా సమాన అవకాశాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం అవుతోంది. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇస్తూ రైతులకు బోనస్, ఉచిత విద్యుత్, సాగునీటి సదుపాయాల విస్తరణ వంటి చర్యలు చేపట్టడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష్యం కనిపిస్తోంది. అలాగే గ్రామీణ రహదారులు, మార్కెట్ యార్డుల అభివృద్ధి కూడా ఈ దిశగా కీలకంగా నిలుస్తాయి. విద్యా రంగంలో యంగ్ ఇండియా పాఠశాలలు, మధ్యాహ్న భోజన పథకాలు వంటి కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు పెట్టుబడిగా భావించవచ్చు. అయితే ఉస్మానియా, చాకలి ఐలమ్మ యూనివర్సిటీలకు ఎక్కువ నిధులు కేటాయించి, కాకతీయ వంటి ఇతర ప్రాముఖ్యత గల యూనివర్సిటీలను విస్మరించడం విమర్శలకు తావిస్తోంది. ఇందిరమ్మ జీవన బీమా వంటి పథకాలు, గిరిజన అభివృద్ధి కార్యక్రమాలు సామాజిక భద్రతను బలోపేతం చేయగలవు. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు యువతకు ఉపాధి అవకాశాలను పెంచే సామర్థ్యం కలిగి ఉన్నాయి. మొత్తంగా, ఈ బడ్జెట్ మంచి ఉద్దేశాలతో రూపొందించబడినప్పటికీ, దీని విజయానికి అసలు పరీక్ష అమ



లులోనే ఉంటుంది. కేవలం నిధుల కేటాయింపులు కాకుండా, పారదర్శకత, పర్యవేక్షణ, బాధ్యతాయుత పరిపాలనతో వాటిని సమర్థవంతంగా వినియోగించడం అత్యంత అవసరం. అని వ్యక్తం చేశారు

## రాష్ట్ర బడ్జెట్ లో విద్యా రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి మొండి చెయ్యి.

- **3,24,234 కోట్ల రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కేటాయించింది కేవలం 26,674 కోట్లే...!**
- **2026-27 ఆర్థిక సంవత్సర కేటాయింపులలో విద్యా రంగానికి బడ్జెట్లో కేటాయింపులు కేవలం 8.22% మాత్రమే.**
- **2025-26 ఆర్థిక సంవత్సరంలో 7.6% కేటాయించిగా ఈ సారి ఆ కేటాయింపులు 8.22% మాత్రమే.**
- **గత బడ్జెట్ కంటే ఈ బడ్జెట్లో పెంపు కేవలం 0.6% మాత్రమే.**
- **కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామన్నా ప్రతిపాదనకు మళ్లీ వెన్నుపోటు పొడిచింది.**
- **ఈ బడ్జెట్ను డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ విద్యార్థి సంఘముగా మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం.**



**డి డి 9 వార్త, ములుగు :**

తెలంగాణ రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కేవలం నామమాత్రపు కేటాయింపులే కేటాయించారని డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు డిఎస్ఏ ములుగు జిల్లా కన్వీనర్ జక్కుల శరత్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డొంక తిరుగుడు హామీలతో అమలులోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో విద్యా రంగానికి 15శాతం నిధులు కేటాయిస్తామని చెప్పి తీరా అధికారంలోకి వచ్చాక నామమాత్రపు నిధులను 26,674కోట్లు అనగా బడ్జెట్ లో 8.22శాతం నిధులను మాత్రమే కేటాయిస్తూ చేతులు దులుపుకుందని వారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. గత పాలకుల వలే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రభుత్వ రంగ విద్యా వ్యవస్థను నీరుగార్చే ప్రయత్నమే చేస్తున్నదని, ఇప్పటికే రాష్ట్రములో దాదాపు ఎనమిది వేల కోట్ల ఫీజు రీంబుర్స్మెంట్, స్కాలర్షిప్స్ బకాయిలు ప్రభుత్వాలు విడుదల చెయ్యకుండా విద్యార్థుల పై చదువులకు ఆటంకం కలిగిస్తూ ప్రస్తుత బడ్జెట్లో విద్యారంగానికి నామమాత్రపు కేటాయింపులే కేటాయించడం అంటే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రభుత్వ విద్యా వ్యవస్థపై కాపట ప్రేమను చూపిస్తుందనీ, ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతం కోసం, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు పునాదుల కోసం బడ్జెట్ ను సవరించి వెంటనే విద్యారంగానికి 20శాతం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. లేని యేడల విద్యారంగ పటిష్టత కోసం భవిష్యత్తు ప్రణాళికను సిద్ధం చేసుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలకు పిలుపునిస్తామనీ వారు హెచ్చరించారు.

## ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలి.

- **సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్**

**డి డి 9 వార్త, ములుగు :**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మేడారం నుండి పాదయాత్ర ప్రారంభించి ఆశ వర్కర్లకు తప్పనిసరిగా 18 వేల రూపాయలు ఫిక్స్డ్ వేతనం ఇస్తామనీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి. రెండు నెలల పెండింగ్ విధానాలు వెంటనే విడుదల చేయాలి. ప్రజా పాలన అంటే ప్రజా సమస్యల పరిష్కరించాలి తప్ప అరెస్టులు, నిర్బంధాలు కాదు. గతంలో ఆరోగ్యశాఖ కమిషనర్ ఇచ్చిన హామీ ప్రకారం అంత్యక్రియలు ఖర్చులకు 50 వేలు, 50 లక్షల ప్రమాద బీమా ఈ రెండింటికి వెంటనే జీవో విడుదల చేయాలి.





# నెల్లుట్లలో భక్తిశ్రద్ధలతో రంజాన్ ప్రత్యేక నమాజ్

- **నెల్లుట్లలో భక్తిశ్రద్ధలతో రంజాన్ ప్రత్యేక నమాజ్**

**జనగామ మార్చి 21 (డిడి 9వార్త )బ్యూరో**

నెల్లుట్ల మెయిన్ రోడ్డులోని కబ్రస్తాన్ మైదానంలో రంజాన్ సందర్భంగా ముస్లింలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక నమాజ్ నిర్వహించారు. మజీద్ కమిటీ అధ్యక్షుడు షరీఫ్ ఆధ్వర్యంలో మౌలానా ప్రార్థనలు జరిపించగా, భారీగా భక్తులు పాల్గొన్నారు. సర్పంచ్ నర్సింగ రామకృష్ణ మత సామరస్యాన్ని కాపాడాలని, గ్రామాభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ముస్లిం సోదరులకు ఈద్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు



# గిరిజన ఆవాసాల అభివృద్ధికి కేంద్రం ప్రత్యేక పథకం

- **తెలంగాణలో 924 గ్రామాలకు వర్తింపు**

**మంగపేట మార్చి 21డీడీ 9 వార్త**

నరేంద్ర మోడీ ప్రారంభించిన ప్రధానమంత్రి జనజాతి ఉన్నత గ్రామ అభియాన్ పథకం గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కీలకంగా మారుతోంది. ఈ పథకం కింద తెలంగాణ రాష్ట్రంలోని అత్యంత వెనుకబడిన 924 గిరిజన ఆవాసాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖల సహకారంతో ఈ పథకం అమలు కానుంది. గిరిజన కుటుంబాల సామాజిక, ఆర్థిక అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని పలు మౌలిక సదుపాయాలను ఈ కార్యక్రమం ద్వారా అందించనున్నారు. ఈ పథకం కింద గిరిజనులకు పక్కా గృహాలు, విద్యుత్ సౌకర్యం, శుద్ధమైన తాగునీటి సరఫరా, ఆరోగ్య కార్డులు, గ్రామాల్లో రహదారుల నిర్మాణం, మొబైల్ కనెక్టివిటీ, ఇంటర్నెట్ సదుపాయం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయనున్నారు. అలాగే ఆరోగ్యం, పోషకాహారం, విద్యా రంగాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు గిరిజన యువతకు నైపుణ్య శిక్షణ అందించనున్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కొరతను గుర్తించి పంచాయతీ రాజ్ శాఖ ద్వారా కేంద్రానికి ప్రతిపాదనలు పంపితే, ఆ మేరకు నిధులు మంజూరు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో 81 గిరిజన ప్రాంతాల్లో అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణానికి మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసి ఆమోదం పొందినట్లు సమాచారం. గిరిజన గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కూడా చర్యలు కొనసాగుతున్నాయి. ములుగు జిల్లాలోని ఏడు మండలాల గిరిజన గ్రామాల ప్రజలు ఈ పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని ఆదివాసి సేన ములుగు డివిజన్ అధ్యక్షుడు పోలేబోయిన ఆదినారాయణ పిలుపునిచ్చారు.



# తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో బి సి లకు కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం..

- **సంఖ్యలో ఎక్కువ - ప్రాధాన్యంలో తక్కువ..**
- **బి సి లకు న్యాయం చేయాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు తీవ్రతరం..**
- **బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు.**

**మణుగూరు. మార్చి 21 (డి డి 9వార్త)**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో బిసి లకు తీవ్రమైన అన్యాయం జరిగిందని భారత రాష్ట్ర సమితి పార్టీ మణుగూరు మండల అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు శనివారం నాడు జరిగిన సమావేశంలో ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఘాటుగా ఖండించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీసీలపై ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. బీసీలకు 42% రాజకీయ రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు బడ్జెట్ కేటాయింపుల్లో కూడా ఘోరంగా మోసం చేసింది. మొత్తం బడ్జెట్‌లో బీసీలకు కేవలం ₹12,511 కోట్లు మాత్రమే కేటాయించడం స్పష్టమైన ద్రోహమని వారు విమర్శించారు. ప్రతి సంవత్సరం ₹20,000 కోట్లు ఇస్తామని హామీ ఇచ్చి, మూడు బడ్జెట్లలో కలిపి కేవలం ₹33,116 కోట్లు మాత్రమే కేటాయించడం ద్వారా బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని మండిపడ్డారు. “బిసిలు రాష్ట్రానికి వెన్నెముక... కానీ బడ్జెట్‌లో వారికి న్యాయం ఎక్కడ?” “సంఖ్యలో ఎక్కువ... ప్రాధాన్యంలో తక్కువ — ఇదే బీసీల దుస్థితి!” అని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల సమగ్ర అభివృద్ధి కోసం కనీసం ₹50,000 కోట్లు తక్షణమే కేటాయించాలని డిమాండ్ చేశారు. కేవలం కేటాయింపులు ప్రకటించడం కాకుండా, వాటి అమలు కూడా చూపించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ హాస్టళ్లలో ఆహార విషబాధ ఘటనలు పెరుగుతూ ఉండడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. కొంతమంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని, హాస్టల్ అంటేనే భయపడే పరిస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. విద్యార్థులకు ఇవ్వాల్సిన స్కాలర్షిప్‌లు ఆలస్యం అవుతూ ఉండటంతో వారు తీవ్రంగా నష్టపోతున్నారని, వెంటనే స్కాలర్షిప్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీ కుల వృత్తులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేసిందని గుర్తుచేస్తూ, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను చిన్న చూపు చూస్తూ వారి కుల వృత్తులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. బీసీలపై కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తున్న ఈ వివక్షను మణుగూరు మండల బిఆర్ఎస్ పార్టీ బీసీ నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొని బీసీలకు న్యాయం చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, టౌన్ అధ్యక్షులు కుంట లక్ష్మణ్, బీసీ సెల్ అధ్యక్షులు అక్కి నరసింహారావు, సీనియర్ నాయకులు ఎడ్ల శీను, మొద్దంగుల కృష్ణ, యాదిగిరి గౌడ్, మౌలాల్, కంబపాటి శ్రీను, సుమన్, దర్శనాల శ్రీను, తురక రామకోటి, యువజన మండల అధ్యక్షులు బోశెట్టి రవి, రంజిత్, ఆవుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హేమాచల లక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి దర్శనం

**మంగపేట మార్చి 21డీడీ 9 వార్త**

ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు గ్రామంలోని శ్రీ హేమాచల లక్ష్మీనృసింహస్వామి వారి దేవస్థానాన్ని జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి సూర్య చంద్ర కళ తమ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన వారికి దేవస్థానం సాంప్రదాయం ప్రకారం ఆలయ అర్చకులు మరియు దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆర్. మహేష్ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారి పేరుపై ప్రత్యేక అర్చనలు నిర్వహించి, స్వామివారి మహిమను వివరించారు. తదుపరి వేద ఆశీర్వచనాలు అందించి, తీర్థప్రసాదాలు మరియు శేష వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆర్. మహేష్ , ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



## రామాలయం నూతన కమిటీ అధ్యక్షునిగా రాకేష్ రెడ్డి



డి డి 9 వార్త, ములుగు: ములుగు శ్రీ రామాలయం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది నూతన కమిటీ అధ్యక్షులుగా దొంతి రెడ్డి రాకేష్ రెడ్డి గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడంజరిగింది. ఉపాధ్యక్షులుగా ఏరువ కవిత గారు, రుద్రోజు ఆనందచారి గారు, గున్నాల తిరుమల్ రెడ్డి గారు, సాని కొమ్ము వంశీధర్ రెడ్డి గారు, సాని కొమ్ము శ్రీనాథ్ రెడ్డి, గారు నగరపు రమేష్ గారు. ప్రధాన కార్యదర్శులుగా బాణాల రాజ్ కుమార్ గారు, ఆవుల ప్రశాంత్ రెడ్డిగారు. కోశాధికారి చింతలపూడి చిన్న కొండారెడ్డి గారు. కార్యదర్శులుగా మేచినేని రాజేష్ గారు, వాంకుడోత్ జ్యోతి గారు, సైకం స్వరూప గారు, కొమురవెల్లి సతీష్ గారు, అల్లూరి సంధ్య గారు, ఒజ్జల కుమార్ గారు. ప్రచార కార్యదర్శులుగా గోపు రేవతి గారు, కొత్తపల్లి రాజకుమారి గారు, పిట్టల రాధిక గారు. కార్యవర్గ సభ్యులుగా బొక్క మహేందర్ రెడ్డి గారు,భోగినేని వెంగళరావు గారు,దొంతి రెడ్డి ఇంద్రసేనారెడ్డి గారు, తిరుమారెడ్డి అజయ్ రెడ్డి గారు, కొండ్ల శ్రీనివాస్ గారు, ఆకుల రాజు గారు, అజ్మీర కిషోర్ గారు,అరిగెల భాను చందర్ గారు,కాలపల్లి ప్రవీణ్ గారు, వెన్న మౌనిక గారు, జక్కుల కుమార్ యాదవ్ గారులను ఎన్నుకోవడం జరిగింది

## షహిద్ భగత్ సింగ్, రాజగురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి జయప్రదం చేయండి.

- **(స్త్రీ విముక్తి ) (విజృంభ ణ ), అరుణోదయ పిలుపు.**

**డి డి 9 వార్త, ములుగు :**

తేదీ 2132026 నాడు (విజృంభణ) ఆధ్వర్యంలో షహిద్ భగత్ సింగ్ 95వ వర్ధంతి కరపత్రం ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మండల యుగేందర్, (విజృంభణ) జిల్లా నాయకులు మండల ప్రదీప్, పడకంటి భరత్, మండల కృష్ణ కాంత్, బైరి యశ్వంత్,కొలిపాక కౌశిక్,సోనబోయిన అంజన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. రైతుకూలీ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మండల యుగేందర్ మాట్లాడుతూ.....షహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల అమరత్వాన్ని ఎత్తిపడుతు మార్చి 23తేదీన పల్లె పల్లెనా, పట్టణాల్లో సామ్రాజ్యవాద అధర్మం యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ సభలు సమావేశలు జరుపుకోవాలని కోరుతున్నాం అన్నారు. ప్రపంచదేశాలపై ఆధిపత్యం కోసం అమెరికా దేశం ఎగాదోస్తున్న యుద్ధాలను ఖండిస్తున్నాం. అమెరికా, ఇజ్రాయిల్‌తో కలిసి ఇరాన్ దేశంపై యుద్ధం ప్రపంచశాంతికి విఘాతం కలిగిస్తుంది. యుద్ధం వల్ల భారతదేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైంది. ఇరాన్ దేశంలో వేలాది మంది క్షతగాత్రులైనారు. చమురు సంక్షోభం వల్ల సామాన్య మానవుల ఆహార ఆర్థిక వ్యవస్థలు అతలకుతలం అయినాయి. ప్రపంచ పోలీస్‌గా అమెరికా సామ్రాజ్యవాద చర్యలను వ్యతిరేకిస్తు ప్రపంచ శాంతి కోరుతు ఉద్యమిద్దాం. భారత దేశ విముక్తి కోసం నవ యవ్వన ప్రాయంలో ఉరికోయ్యాలు ముద్దాడిన భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ ల అశయాలను ఎలుగెత్తి చాటుదాం. రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 23నాడు సామ్రాజ్యవాద అధర్మ యుద్ధలను నిరసిస్తూ, (స్త్రీ విముక్తి), (విజృం భణ )అరుణోదయ రాష్ట్రకమిటిల ఆధ్వర్యం లో సభలు, సమావేశలు జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.



## టీజీ సెట్ ఫలితాల్లో ప్రభుత్వ ఉపాధ్యాయుని ప్రతిభ

**ఖమ్మం,మార్చి 21,(డీడీ9 వార్త):**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తెలంగాణ స్టేట్ ఎలిజిబులిటీ టెస్ట్(టీజీ సెట్) ఫలితాల్లో ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం చిన్న మునగాల గ్రామానికి చెందిన జీవ శాస్త్ర ఉపాధ్యాయుడు పాపగంటి ప్రవీణ్ కుమార్ విద్యావిభాగంలో ఓపెన్ క్యాటగిరి అర్హత సాధించారు.ప్రస్తుతం ప్రవీణ్ కుమార్ ఖమ్మం నగరంలోని రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు.ప్రవీణ్ కుమారును గ్రామ సర్పంచ్,పలువురు విద్యావేత్తలు,ప్రభుత్వ ఉపాధ్యాయులు సత్యంబాబు,పాపగంటి జయ కుమార్,పీడీలు లాలయ్య,గోపాల్ రావుతో పాటు,ప్రైవేట్ బీఈడీ కళాశాల అధ్యాపకులు యామాల రవికుమార్,డి వేలాద్రి తదితరులు అభినందించారు..

# బొగ్గు రవాణాలో జీడికే1 సిహెచ్ పి రికార్డుల పరంపర

- **పది రోజుల ముందుగానే లక్ష్య సాధన**
- **1323 రేక్‌లతో కొత్త రికార్డు**

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 21 (డిడి9 వార్త):**

సింగరేణి సంస్థకు చెందిన ఆర్జీ-1 ఏరియాలోని జీడికే 1 సిహెచ్ పి బొగ్గు రవాణాలో అధికారులు, ఉద్యోగుల సమిష్టి కృషితో రికార్డుల పరంపర కొనసాగుతోంది. సిహెచ్ పి ప్రారంభం నాటి నుండి 2015-16 ఆర్థిక సంవత్సరంలో నమోదైన 1322 బొగ్గు రేక్‌లు, 51.84 లక్షల టన్నుల రవాణా రికార్డును అధిగమిస్తూ, 2025-26 ఆర్థిక సంవత్సరంలో పది రోజుల ముందుగానే 1323 రేక్‌ల ద్వారా 51.92 లక్షల టన్నుల రవాణా సాధించడం విశేషం. ఆర్థిక సంవత్సరం ముగింపు నాటికి మొత్తం 1375 రేక్‌లు రవాణా చేసి 122% వృద్ధిరేటుతో పనితీరు కొనసాగించడం గమనార్హం. సంస్థ నిర్దేశించిన 30.57 లక్షల టన్నుల కోల్ లింకేజి టార్గెట్‌ను నవంబర్ 2025లోనే, అంటే నాలుగు నెలల ముందుగానే పూర్తి చేయడమే కాకుండా, డిసెంబర్ మరియు జనవరి నెలల్లో నెలకు 135 రేక్‌ల రికార్డు స్థాయి రవాణా సాధించడం ప్రత్యేకత. సాధారణంగా ఒక రేక్ బొగ్గు రవాణాకు సుమారు 3 గంటలు పడుతుండగా, జీడికే1 సిహెచ్ పి లో 2 గంటల లోపే పూర్తి చేయడం అధికారులు, ఉద్యోగుల సమిష్టి కృషికి నిదర్శనం. డైరెక్టర్ ఆపరేషన్స్, ఇడీ కోల్ మూవ్మెంట్ మరియు మార్కెటింగ్ అధికారులు, ఏరియా జిఎంల సమీక్షలలో ఇచ్చిన సూచనలు, కార్పొరేట్ ఉన్నతాధికారుల ప్రోత్సాహం, రైల్వే శాఖతో సమన్వయం ఈ విజయాలకు మూలస్తంభాలుగా నిలిచాయి. అన్ని గనుల నుండి బొగ్గు రవాణాను సమన్వయంతో నిర్వహిస్తూ, రైల్వే రేక్‌లను ఆలస్యం లేకుండా నింపి పంపడం వల్ల ఆలస్య రుసుములు పూర్తిగా తగ్గడం కూడా ఈ బృందం సాధించిన ముఖ్య ఫలితం. ఈ విజయాలకు కారణమైన ప్రతి సింగరేణి ఉద్యోగిని అభినందిస్తూ, భద్రత, నాణ్యతను కాపాడుతూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ రాంమోహన్, సిహెచ్ పి ఇంచార్జ్ పైడేశ్వర్, అలాగే అన్ని గనుల అధికారులు, ఉద్యోగుల కృషిని జీఎం లలిత్ కుమార్ అభినందించారు.





# రేవంత్ రెడ్డి కి, భట్టి విక్రమార్క కి, మంత్రి సీతక్క చిత్ర పటానికి పాలాభిషేకం

- **ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్,**
- **ములుగు మున్సిపాలిటీ చైర్మన్ చింతనిప్పల చంద్రకళ బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**డి డి 9 వార్త, ములుగు :**

తేదీ:20032026 నాడు తెలంగాణ అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి వర్యులు భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్లో రాష్ట్రానికి మరియు పేద బడుగు బలహీనతల వర్గాల ప్రజల అభివృద్ధి కోసం ప్రవేశ పెట్టిన ఆర్థిక బడ్జెట్ కు సంతోషంగా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సంబరాల్లో భాగంగా ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క కి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క గారి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక శాఖ మంత్రి వర్యులు భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ చాలా అద్భుతమని రాష్ట్ర ప్రజలందరికీ మేలు చేకూరే విదంగా ఉందని అలాగే విద్యా,వైద్యం,మరియు పంచాయతీ రాజ్ శాఖలో కూడా అత్యధిక నిధులు కేటాయించినందుకు చాలా సంతోషంగా ఉందని ఇలాంటి బడ్జెట్ వల్ల గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు గానీ ఇతర అభివృద్ధి పనులకు చాలా ఉపయోగంగా ఉంటుందని సంతోషాన్ని వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు, యూత్ నాయకులు,మహిళా నాయకులు ప్రజా ప్రతినిధులు , చైర్మన్లు డైరెక్టర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# బృందావన్ కాలనీలో మిన్నంటిన ఉగాది సంబరాలు!!

- **ఘనంగా శ్రీ పరాభవనామ సంవత్సరానికి స్వాగతం**
- **పచ్చడి రుచులు.. బచ్చాల విందు రుచి చూసిన కాలనీ వాసులు**
- **వేడుకల్లో మెరిసిన చిన్నారులు, మహిళలు**
- **సంప్రదాయ బద్ధంగా సాగిన సత్కార కార్యక్రమం**

**పెద్దపల్లి బ్యూరో, మార్చ్ 21 (డిడి9 వార్త):**

బృందావన్ కాలనీలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు 49వ డివిజన్ కార్పొరేటర్ సాగి సంతోష్ కుమార్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కార్పొరేటర్ దంపతులను శాలువాలతో ఘనంగా సత్కరించి, అందరికీ ఉగాది పచ్చడి మరియు బచ్చాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు నరెడ్ల సదానందం, ఉపాధ్యక్షులు దీకొండ లక్ష్మీనారాయణ, జనరల్ సెక్రెటరీ తోట ప్రవీణ్, ట్రెజరర్ నోముల రమేష్ తదితరులు పాల్గొని పండుగ విశిష్టతను చాటిచెప్పారు. కాలనీ పెద్దలు, మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొనడంతో బృందావన్ కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అందరూ కలిసి మెలిసి పండుగను జరుపుకోవడం సంతోషకరమని ప్రతినిధులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. వేడుకల్లో చిన్నారులు, మహిళలు సాంప్రదాయ దుస్తులలో మెరిశారు.



# రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు..




- **దేశంలో శాంతి,సౌభాగ్యాలు నెలకొనాలని అల్లాహ్ ను వేడుకున్న ముస్లిం సోదరులు..**
- **ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు..**

**మణుగూరు. మార్చి 21(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు ఏరియా స్టోర్ సమీపాన గల ఈద్గా వద్ద రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం నాడు ముస్లిం సోదరులు ప్రత్యేక నమాజ్ ను నిర్వహించారు. ఉదయం నుంచే మణుగూరు పట్టణంలోని ముస్లిం సోదరులు తరలివచ్చి దేశంలో శాంతి,సౌభాగ్యాలతో సోదరభావంతో అందరూ కలిసి మెలసి జీవించాలని అల్లాహ్ ను ప్రార్థించారు.ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని "ఈద్ ముబారక్"తెలుపుకుంటూ సోదరభావాన్ని చాటుకున్నారు. రంజాన్ పండుగ సందర్భంగా మణుగూరు ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక నమాజ్ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షుడు శివ సైదులు, సమితి సింగారం గ్రామ పంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొబ్బల వెంకటప్పయ్య, సామా శ్రీనివాసరెడ్డి, తూపుడి శ్రీను బొజ్జ త్రిమూర్తులు, భాగం రవి,తదితరులు పాల్గొన్నారు.



# ములుగులో బస్టాండ్ పనులు పరిశీలించిన మంత్రి సీతక్క

**డి డి 9 వార్త, ములుగు :**

ములుగు జిల్లా కేంద్రంలో రూ. 4.80 కోట్ల వ్యయంతో నిర్మించబడుతున్న నూతన ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణ పనులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క నేడు శనివారం రోజున పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి బస్టాండ్ నిర్మాణ ప్రాంగణాన్ని సందర్శించి, జరుగుతున్న పనుల పురోగతిపై అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని సంబంధిత ఇంజినీర్లు, కాంట్రాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఆధునిక సదుపాయాలతో కూడిన రవాణా సౌకర్యాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. నూతన బస్టాండ్‌లో ప్రయాణికుల కోసం వేచిచోట్ల, తాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్ సదుపాయాలు వంటి మౌలిక వసతులు సమకూర్చబడతాయని పేర్కొన్నారు. ములుగు జిల్లా అభివృద్ధిలో భాగంగా ఈ బస్టాండ్ కీలక పాత్ర పోషిస్తుందని, నిర్మాణం పూర్తయిన తర్వాత ప్రజలకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణం అందుబాటులోకి వస్తుందని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చింతనిప్పుల బిక్షపతి, ఇతర ప్రజా ప్రతినిధులు మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

**బోనకల్,మార్చి 21,(డీడీ9 వార్త):**
పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా మండల కేంద్రం తో పాటు పలు గ్రామాల్లో ఉన్న ఈద్గా వద్ద ముస్లిం సోదరులు అంతా కలిసి ప్రార్థనలు నిర్వహించారు.ముస్లిం మత పెద్దలు ప్రవచనాలు బోధించారు,ఒకరికి ఒకరు హృదయపూర్వక రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంతోషంగా గడిపారు.సమాజంలో శాంతి,సౌభ్రాతృత్వం,ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు.పలు ప్రాంతాల్లో కులమత బేధాలకు అతీతంగా తమ స్నేహితులను ఇండ్లకు పిలిచి సేమ్యా పోసి తమ సంతోషం వ్యక్త పరిచారు ,ఈ వేడుకల్లో మండలంలోని పలు గ్రామాల నుంచి ముస్లిం సంఘస్తులు పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన ప్రజాసంఘాల నాయకులు

**బోనకల్,మార్చి21,(డీడీ9 వార్త):**
రంజాన్ పండుగను పురస్కరించుకొని రావినూతల గ్రామంలోని ముస్లిం సోదరులకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం పండగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతు ప్రజలందరూ మతసామరస్యం పెంపొందించుటకై కృషి చేయాలని,రాజ్యాంగ పరిరక్షణకై పాటుపడాలని స్వాతంత్రోద్యమ నాయకుల స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు.ఈకార్యక్రమంలో రైతు సంఘం నాయకులు దొండపాటి నాగేశ్వరరావు,కిలారుసురేష్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ,ఆర్ యంపి అసోసియేషన్ జిల్లా నాయకులు కొంగరగోపి,వైస్ సర్పంచ్ దొండపాటి సత్యనారాయణ, రెండో వార్డ్ మెంబర్ పఠాన్ అఫ్జల్,నన్నే సాహెబ్, సిఐటియు నాయకులు గుగులోతు నరేష్,జిఎంపిఎస్ నాయకులు,జోనెబోయిన గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



## రామప్ప దేవాలయం ను సందర్శించిన జిల్లా జడ్జి

**డి డి 9 వార్త, ములుగు :**
వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయంను శనివారం జిల్లా జడ్జి సూర్య చంద్రకళ తన కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ ఉమాశంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ మండపంలో ఈవో ఇమ్మడి భాస్కర్ శాలువాలతోసత్కరించి స్వామివారి శేష వస్త్రాలను బహుకరించారు అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం అందజేశారు. ఆలయ విశిష్టతను టూరిజం గైడ్ గోరంటాల విజయ్ కుమార్ వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి పర్యాటక శాఖ వారి బోట్లలో బోటింగ్ చేశారు. వారి వెంట అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జీ మధులిక తేజ, ఎస్సై చల్ల రాజు, ఆర్ ఐ రమేష్, టూరిస్ట్ పోలీసులు శ్రీనివాస్, శ్రీకాంత్, అరుణ్, కోర్టు రెవెన్యూ, పోలీస్, పురావస్తు, దేవాదాయ, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు.




# ప్రకృతి సోయగాల నిలయం ములుగు అభయారణ్యం

- పస్రా నుంచి తాడ్వాయి వరకు పచ్చని అడవుల అందాలు
- గలగల పారే వాగులు పర్యాటకులకు ప్రత్యేక ఆకర్షణ
- మనసు దోచే గౌరారం వాగు సహజ సౌందర్యం
- అటవీ మధ్య వనకుటీరాలు ప్రశాంత విహారానికి అద్భుత స్థలం
- ఔషధ మొక్కలు, జీవ వైవిధ్యం
- ప్రకృతికి నిలువెత్తు నిదర్శనం
- దామెరవాయి రాతిగుహలు రాతియుగం జ్ఞాపకాలు
- సూరగుండయ్య గుట్టల్లో అద్భుత గుహలు
- రాతితో తయారైన పరికరాలు – ఆదిమానవ జీవన ఆనవాళ్లు







**ఏటూరు నాగారం క్రైమ్ ,మార్చి 21(డీడీ 9 వార్త ):**
ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా అడవులు ప్రకృతి సోయగాలకు నిలయంగా నిలుస్తున్నాయి. ముఖ్యంగా పస్రా నుండి తాడ్వాయి వరకు విస్తరించిన అభయారణ్యం పర్యాటకులను ఆకట్టుకుంటోంది. రోడ్డువెంబడి పచ్చని చెట్లు, అటవీ అభివృద్ధి పనులతో అలరారుతున్న ఈ ప్రాంతం, సందర్శకులకు ఆహ్లాదకర అనుభూతిని కలిగిస్తోంది. మొండ్యాలతొగు, జలగలంచ వంటి వాగులు 24 గంటలు జీవనదుల్లా గలగల పారుతూ పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. ముఖ్యంగా గౌరారం వాగు తన సహజ సౌందర్యంతో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. తాడ్వాయి అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన వనకుటీరాలు (ఫారెస్ట్ కాటేజెస్ ) ప్రకృతి మధ్యలో ప్రశాంత వాతావరణాన్ని అందిస్తున్నాయి. ప్రపంచంలోని పలు దేశాల నుండి వచ్చిన శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు, విద్యార్థులు ఈ అభయారణ్యాన్ని సందర్శించి 2-3 రోజులు ఇక్కడే గడుపుతూ ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్నారు. ఈ అడవుల్లోని ఔషధ మొక్కలు, జీవ వైవిధ్యం ప్రత్యేక ఆకర్షణ. చెట్ల నీడలో కాసేపు గడిపినా ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని సందర్శకులు చెబుతున్నారు.

**దామెరవాయి రాతిగుహలు చరిత్రకు నిదర్శనం**

దామెరవాయి సమీపంలోని సూరగుండయ్య గుట్టలలో ఉన్న రాతిగుహలు ఆదిమానవ జీవనానికి ఆనవాళ్లుగా నిలుస్తున్నాయి. బలమైన రాళ్లతో ఏర్పడిన ఈ గుహలు చూడగానే ఆశ్చర్యానికి గురి చేస్తాయి. ఈ ప్రాంతంలో రాతితో తయారైన పరికరాలు కొడవళ్లు, గొడ్డళ్లు, ఇతర ఆయుధాలు అక్కడక్కడ కనిపించడం విశేషం. ఇవి రాతియుగానికి చెందినవిగా భావిస్తున్నారు. పురావస్తు శాఖ అధికారులు ఈ గుహలను పరిశీలించి, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని కేంద్రానికి ప్రతిపాదించారు. నిధులు మంజూరైనా, అభివృద్ధి పనులు మాత్రం నిలిచిపోయాయి.

**ఎలా చేరుకోవాలి?**

తాడ్వాయి నుండి సుమారు 13 కి.మీ ప్రయాణిస్తే కాటాపురం చేరుకోవచ్చు. అక్కడి నుండి మరో 2 కి.మీ తూర్పు దిశగా వెళ్లితే దామెరవాయి గ్రామం చేరుతుంది. గ్రామం సమీపంలోని సూరగుండయ్య గుట్టల్లో ఈ అద్భుత రాతిగుహలు దర్శనమిస్తాయి








# మత సామరస్యానికి మహోన్నత ప్రతీకగా రంజాన్

- **కొత్తూరులో ఐక్యతకు నాంది**
- **చైర్మన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు**





**కొత్తూరు 21 మార్చ్ డిడి 9 వార్త ప్రతినిధి**

రంజాన్ పండుగ సందర్భంగా కొత్తూరు మున్సిపాలిటీలో మత సామరస్యానికి అద్భుతమైన నిదర్శనం కన్పించింది. ముస్లిం మైనార్టీ కమిటీ సభ్యులు కొత్తూరు మున్సిపల్ చైర్మన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ మాట్లాడుతూ రంజాన్ పండుగ అనేది కేవలం ఒక మతానికి సంబంధించిన పండుగ మాత్రమే కాకుండా, సమాజంలో ఐక్యత, సోదరభావం, పరస్పర గౌరవాన్ని పెంపొందించే మహత్తర పర్వదినమని పేర్కొన్నారు. ఉపవాస దీక్షలు మనుషుల్లో సహనం, క్రమశిక్షణ, సేవాభావం పెంచుతాయని అన్నారు. ముస్లిం సోదరులు 30 రోజుల పాటు కఠిన నియమ నిష్ఠలతో ఉపవాసాలు పాటించడం వారి భక్తిశ్రద్ధకు నిదర్శనమని కొనియాడారు. సమాజంలో శాంతి, సఖ్యతలు నెలకొల్పడంలో ఇలాంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొని పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కొత్తూరులో జరిగిన ఈ కలయిక మత సామరస్యానికి, ఐక్యతకు బలమైన సందేశాన్ని అందించింది.




అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి

# క్రికెట్,కబడ్డీ పోటీలు

- **పోస్టర్ ఆవిష్కరించిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు**

**బోనకల్,మార్చి 21,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని ఆల్లపాడు గ్రామంలో అమ్మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మధిర,వైరా నియోజకవర్గ స్థాయి తో పాటు వత్సవాయి ,గంపలగూడెం మండల స్థాయి ఆటల పోటీల పోస్టర్ ను శనివారం మండల అధ్యక్షులు గాలి దుర్గారావు మండల కేంద్ర కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కసతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినీ ఆశీస్సులతో ఆళ్లపాడు గ్రామ నిర్వాహకులు ఆత్మ కమిటీ డైరెక్టర్ కందుల పాపారావు ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించడం ఆనందకరమని అన్నారు, ఈ క్రీడలు తెలుగు రాష్ట్ర ప్రజల మధ్య ఐక్యతతో పాటు ఆటలు సమాజంలో ఆత్మీయతను పెంచుతాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్,మాజీ జెడ్పీటీసీ మోదుగు సుధీర్ లు,గ్రామ అధ్యక్షులు తోటపల్లి స్వామి,నాయకులు చిలక వెంకటేశ్వర్లు,బుంగా రాములు,మరీదు బరకయ్య, వేల్పుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బడి బస్సులు భద్రమేనా

- **నిబంధనలకు విరుద్ధంగా గోవిందరావుపేట పాఠశాలలు**

**డి డి 9 వార్త, ములుగు :**




ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలో ప్రముఖ విద్యాసంస్థ పేరుతో నడుస్తున్న విద్యా కార్యకలాపాలపై తీవ్రమైన ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అడ్మిషన్లు నిర్వహిస్తూ, నిబంధనలను ఉల్లంఘిస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

పేరు ఒకటి.. అనుమతి మరొకటి!

స్థానిక సమాచారం ప్రకారం, తల్లిదండ్రులను తప్పుదోవ పట్టించి ఫీజులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై అధికారులు మౌనం వహించడం అనుమానాలకు తావిస్తోంది.

**అనుమతి లేని ప్రీ-ప్రైమరీ తరగతులు.!**

ప్రభుత్వ రికార్డుల ప్రకారం,సంబంధిత సంస్థకు కేవలం 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు మాత్రమే అనుమతులు ఉన్నాయి. అయితే నిబంధనలకు విరుద్ధంగా నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులను నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అనుమతి లేని ఈ తరగతుల్లో చేరే విద్యార్థుల విద్యా రికార్డులు చట్టబద్ధత కోల్పోయే ప్రమాదం ఉందని విద్యార్థి నాయకులు హెచ్చరిస్తున్నారు. ఈ విభాగాలను వెంటనే తనిఖీ చేసి అవసరమైతే సీజ్ చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**ప్రాణాలతో ఆటలాడుతున్న స్కూల్ బస్సులు!**

ఇక స్కూల్ బస్సుల విషయంలోనూ తీవ్ర నిర్లక్ష్యం వెలుగులోకి వచ్చింది. ఫిట్నెస్ సర్టిఫికెట్ , చెల్లుబాటు అయ్యే పర్మిట్, టాక్స్ రసీదు వంటి కీలక పత్రాలు లేకుండానే వాహనాలు నడుస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. విద్యార్థుల ప్రాణాలను పణంగా పెట్టి నడుస్తున్న ఈ బస్సులపై రవాణా శాఖ అధికారులు మరియు విద్యాధికారులు కలిసి తనిఖీ చేసి, తక్షణమే చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. *అధికారుల స్పందన ఎప్పుడూ?*ఈ అక్రమ అడ్మిషన్లు, అనధికారిక తరగతులు, భద్రత లేని వాహనాలపై జిల్లా విద్యాశాఖ (డి. ఇ. ఓ) మరియు రవాణా శాఖ అధికారులు వెంటనే స్పందించి, నిబంధనలు ఉల్లంఘించిన విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకుని, అవసరమైతే గుర్తింపును రద్దు చేయాలని విద్యార్థి సంఘా నాయకులు మరియు స్థానికులు కోరుతున్నారు .



పట్టణంలో పలువురు ప్రముఖులకు

# శ్రద్ధాంజలి ఘటించిన నేతలు..

**మణుగూరు. మార్చి 21(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మండలం లో ఇటీవల మరణించిన ప్రముఖ వ్యాపారస్తులు బొడ్లపాటి వెంకన్న చౌదరి (DNC వెంకన్న) గారు, మరియు బేతంచర్ల వెంకట కోటయ్య గారు ఒకరోజున మరణించిన విషయం విదితమే. వారి దశ దిన కార్యక్రమాలను కుటుంబసభ్యులు శనివారం నాడు పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షుడు శివ సైదులు, సమితిసింగారం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, జీవరత్నం తదితరులు పాల్గొన్నారు. మరో కార్యక్రమం బేతంచర్ల వెంకట కోటయ్య గారి దశ దిన కార్యక్రమంలో మణుగూరు మండల మున్నూరుకాపు సంఘం వారు పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం అధ్యక్ష కార్యదర్శిలు వన్నం కృష్ణమోహన్,గాండ్ల సురేష్, పినపాక నియోజకవర్గ మున్నూరుకాపు సంఘం కోఆర్డినేటర్ వలసాల వెంకట రామారావు, లక్ష్మీశెట్టి వీరభద్రం, మేడ నాగేశ్వరరావు, బత్తుల శ్రీనివాస్,అలవాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# రంజాన్ పండుగ వేళ వెల్లువిరిసిన సోదర భావం

- **చిన్నాపెద్దా తేడా లేకుండా పండుగ జరుపుకున్న ముస్లింలు**

**బోనకల్,మార్చి21,(డీడీ9 వార్త):**

మండలంలోని వివిధ గ్రామాల ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు.ఉదయం ప్రార్థనలు నిర్వహించి ,మసీదుల్లో ప్రత్యేక నమాజ్ చేశారు. అనంతరం చిన్నలు పెద్దలు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ సోదరభావాన్ని చాటుకున్నారు. పండుగ సందర్భంగా ఇళ్లలో ప్రత్యేక వంటకాలు సిద్ధం చేసి కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపారు. చిన్నారులు కొత్త దుస్తులు ధరించి ఉత్సాహంగా పాల్గొన్నారు.పలువురు ప్రముఖులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.



## లక్ష్మీదేవి పేటలో ఘనంగా రంజాన్ వేడుకలు

- **రంజాన్ పండుగ ముస్లింలకు ఎంతో పవిత్రమైనది**
- **మజీద్ వ్యవస్థాపకులు మహమ్మద్ సర్వర్ అహ్మద్**

**డి డి 9 వార్త, ములుగు :**



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామంలోని మదీనా మజీద్ లో రంజాన్ వేడుక లు మసీదు వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి సర్వర్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రంజాన్ పర్వదినం ముస్లింలకు అత్యంత పవిత్రమైనది. ఈ నెలలో ఉపవాస దీక్షలు పాటించడం ద్వారా మనసు, శరీరం ఎంతో పవిత్రతను పొందుతాయి. రంజాన్ మనకు క్రమశిక్షణ, సహనం, దయ, పరస్పర సహకారం వంటి విలువలను నేర్పిస్తుంది. పేదల పట్ల దయ చూపించడం, జకాత్ ఇవ్వడం ద్వారా సమాజంలో సమానత్వాన్ని పెంపొందించే సందేశాన్ని ఈ పండుగ అందిస్తుంది. ముస్లిం సోదర, సోదరీమణులు అందరికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. రంజాన్ మన జీవితంలో ఆధ్యాత్మికతను పెంచి, మంచి మార్గంలో నడిపించే పవిత్రమైన కాలం. ముఖ్యంగా ఈ రంజాన్ మల్లంపల్లి మండలం ముస్లిం, సోదర సోదరీమణుల జీవితాల్లో సంతోషం, ఆరోగ్యం, శాంతి, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షించారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

- **శుభాకాంక్షలు తెలియజేసిన సర్పంచ్ సుమలత, ఉప సర్పంచ్ సంజన**

**గోవిందరావుపేట, మార్చి21( డి డి 9 వార్త)**

పసర గ్రామపంచాయతీ పరిధిలోని గుండ్ల వాగు సమీపంలో రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఎంతో భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ సోదరభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పసర గ్రామ సర్పంచ్ సుమలత , ఉప సర్పంచ్ సంజన వేడుకల్లో పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అక్కడికి వచ్చిన వారికి స్వీట్లు పంపిణీ చేసి పండుగ సంతోషాన్ని పంచుకున్నారు. గ్రామంలో సామరస్య వాతావరణం నెలకొల్పుతూ అన్ని వర్గాల ప్రజలు కలిసి పండుగను జరుపుకోవడం అభినందనీయమని గ్రామస్తులు తెలిపారు.



## బడ్జెట్‌లో రజకులకు మొండిచెయ్యి – హామీలు అమలు చేయాలి: గోపి రజక

**జనగామ మార్చి 21(డిడి 9వార్త )**



గతంలో కేటాయించిన బడ్జెట్లు పేపర్ ప్రకటనలకే పరిమితమయ్యాయని, రజకులకు న్యాయం జరగలేదని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక విమర్శించారు. హబ్సీగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చేతివృత్తి దారులకు రూ.12,500 కోట్లు కేటాయించినప్పటికీ, రజకులకు కులాల వారీగా ప్రత్యేక నిధులు లేకపోవడం బాధాకరమన్నారు. 2018, 2019 బడ్జెట్లలో రూ.450 కోట్లు, 2025లో రూ.100 కోట్లు కేటాయించినప్పటికీ, అవి పూర్తిగా అమలు కాలేదని తెలిపారు. ముఖ్యంగా వేల సంఖ్యలో పెండింగ్ విద్యుత్ బిల్లులు చెల్లించకపోవడంతో వృత్తిదారులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ సంక్షేమ శాఖను పలుమార్లు సంప్రదించినా సమస్య పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. ఇప్పటికీ గ్రామాల్లో కులవృత్తిపై ఆధారపడి జీవిస్తున్న రజక కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. 2026 బడ్జెట్‌లో రజక ఫెడరేషన్‌కు కనీసం రూ.1000కోట్లు కేటాయించి, చైర్మన్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. అలాగే, రజకులకు ఎస్సీ హామీపై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని ముఖ్యమంత్రిని కోరారు.



## సహచరుడి కుటుంబానికి అండగా నిలిచిన పుష్పద్దు గ్రూప్ – రూ.10,000 ఆర్థిక సాయం

**జనగామ మార్చి 21(డిడి 9వార్త )**

జనగామ రైల్వే స్టేషన్ నుండి సికింద్రాబాద్‌కు ప్రతిరోజూ అప్ అండ్ డౌన్ చేస్తూ జీవనం సాగిస్తున్న బాణాపురం ఇందిరమ్మ కాలనీ నివాసి బిర్రు నరసింహులు ఇటీవల గుండె నొప్పితో ఆకస్మికంగా మృతి చెందడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. నరసింహులు మృతి ఆయన కుటుంబాన్ని ఆర్థికంగా, భావోద్వేగంగా తీవ్రంగా దెబ్బతీసింది. ఈ నేపథ్యంలో, ఆయనతో సన్నిహితంగా ఉన్న మిత్రులు మరియు సహచరులు కలిసి మానవతా దృక్పథంతో ముందుకొచ్చారు. పుష్పద్దు గ్రూప్ తరపున ఏదునూరి నరేష్ ఆధ్వర్యంలో సుమారు 20 మంది సభ్యులు తమ వంతు సహాయంగా విరాళాలు సేకరించి రూ.10,000 నగదు మొత్తాన్ని మృతుడి కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా గ్రూప్ సభ్యులు మాట్లాడుతూ, ఇలాంటి కష్టకాలంలో ఒకరికి ఒకరు అండగా నిలబడటం మన బాధ్యత అని, భవిష్యత్తులో కూడా కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. వారి ఈ సహాయం స్థానికంగా ప్రశంసలు పొందుతోంది.

## పసరలో మంత్రి సీతక్క పర్యటన
## సీసీ రోడ్ల ప్రారంభోత్సవం

- **మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ**

**గోవిందరావుపేట, మార్చి 21 (డి డి 9 వార్త)**



మండలంలోని పసర గ్రామంలో నేడు (ఆదివారం) కీలక కార్యక్రమాలు జరగనున్నాయి. సీసీ రోడ్ల ప్రారంభోత్సవంతో పాటు 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ఉదయం 07:30 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ కూడా హాజరు కానున్నారు. ఈ సందర్భంగా మండలంలోని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడంతో పాటు ప్రజలకు ఉపయోగపడే పథకాలపై అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ పిలుపునిచ్చారు. రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, గ్రామ నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, యువజన మరియు మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరుకావాలని ఆయన కోరారు.

# మేడారంలో ముమ్మరంగా పనులు..!!

- **ప్రజలు,,దైవదర్శనానికొచ్చె భక్తులు ఆరోగ్యమె లక్ష్యం,,**
- **ఈ ఏరియాను కుదిపేసిన ఈదు రగాల్లు,వడగండ్లవాన,,**
- **మేడారం,,ఊరట్టంలోపర్యటిం చిన డి పి ఓ వెంకయ్య,,,**
- **పనులనుపర్యవేక్షించినసర్పం చు ఫిరీలభారతి-వెంకన్న,,,**
- **ఊపిరిపీల్చుకున్న ఈ ఏరియ ప్రజలు,,,**

**ఏటూరునాగారం క్రైం డిడి9వార్త మార్చి 21**




మేడారంలో ముమ్మరంగా పనులు చేపిస్తున్నారు రెండురోజులు ఉన్నట్టుండి ఈదురుగాలులతొ కూడినవర్షం కురిసింది రాళ్లవర్షం కూడభయంకరంగా పడింది దీంతొ రోడ్లన్ని చెత్త చెదారం,,సైడుకాలువలు పుడినాయి వరదంతా రోడ్లపై కి వచ్చింది ఈవిషయాన్ని తెల్సుకుని పారిశుధ్యపనులు చేపట్టారు మేడారం,రెడ్డిగూ డెం,,గద్దెలచుట్టు,,ఐటిడి ఏ క్యాంపుకార్యాలయం చిలక లు గుట్ట రోడ్డు గద్దెలనుంచి ఊరిలోని సైడుకా లువ లు,ఇంగ్లీష్ మీడియం వైపురోడ్డు,,శుభ్రం చేసెపనులు చేపట్టారు,,జి పి కార్మికులతొ పనులుచే యించుతు కార్యదర్శి కొర్ని బెల్లి సతీష్ కుమార్ ర్,కారొ బార్ పనులను చేపిస్తున్నారు

**మేడారం, ఊరట్టంలొ డి పి ఓ పర్యటన,,!!**

మేడారం ఊరట్టం గ్రామాలలొ డి పి ఒ వెంకయ్య పర్యటించారు, ఈగ్రామాలలొ చేపట్టించిన పనులను పరశీలించారు కార్యదర్శిని పలువిషయాలపై అడిగితెల్సుకున్నారు, ఎక్కడెక్కడ పనులుచేశారు, ఏవిధంగా ఉంది పలుసూచనలిచ్చారు,,2,,3 మూడురోజుల పాటుచేపిస్తె గాని పూర్తయె విధంగా ఉన్నాయి మరింత మందికూలీలైతెనె పనులు చక,చక సాగుతాయి, సర్పంచు పీరీల భారతి వెంకన్న మేడారం ఏరిలో పర్యటించారు,,చేపట్టిన పనులను పరశీలించారు పలుసూచనలు సలహాలు సూచించారు, ఇంకా ఎక్కడెక్కడ చేయించాలొ తెల్సుకున్నారు,,ప్రజలు దైవదర్శనాలకు వచ్చెభక్తులు బాగుండాలని అనారోగ్యానికి గురికాకుండా తగుజాగ్రత్తలు తీసుకున్నారు,,



# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎస్సై సూరి

**మంగపేట మార్చి 21డీడీ 9 వార్త**







మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే పండుగ రంజాన్ అని మంగపేట ఎస్సై టీవీఆర్‌ఎన్ సూరి అన్నారు. శనివారం రంజాన్ సందర్భంగా మండలంలోని రాజపేట గ్రామంలో మసీదు కమిటీ అధ్యక్షుడు ఇసాక్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎస్సై సూరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసి, వారితో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముస్లింలకు ఖురాన్ అత్యంత పవిత్రమైన గ్రంథమని, ఆధ్యాత్మిక చింతనకు దారి తీసే ప్రత్యేకమైన కాలం రంజాన్ మాసమని తెలిపారు. నెలరోజుల పాటు పాటించే ఉపవాస దీక్ష ద్వారా క్రమశిక్షణ, దాతృత్వం, ప్రేమ, దయ, ఐక్యత వంటి మంచి లక్షణాలు పెంపొందుతాయని అన్నారు. రంజాన్ పండుగ మతసామరస్యానికి నిదర్శనమని, అందరూ ఐక్యంగా పండుగను జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులు అబ్దుల్ అక్బర్, కౌసర్, ఉమర్, హుస్సేన్, దావూద్, ఎస్డి బడా, మేరాజ్, బోలె, సర్వర్ తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ఘనంగా పవిత్ర రంజాన్ ప్రార్థనలు...

- **ఆధ్యాత్మిక వాతావరణం లో వెంకటాపురం..**

**మార్చ్ 21 డిడి 9 వార్త వెంకటాపురం.**





పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని వెంకటాపురం మండలంలోని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ రంజాన్ మాసం శాంతి, సహనంకి ప్రతీక గా నిలుస్తుంది అని పేర్కొన్నారు. ఉపవాస దీక్షల ద్వారా మనసును పవిత్రం చేసుకోవాలని, సమాజంలో సానుభూతి, సహకారం పెంపొందించుకోవాలని సూచించారు. మండల ప్రజలు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ సహార్ద వాతావరణంలో ఈ పర్వదినాన్ని జరుపుకున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు కూడా మసీదును సందర్శించి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు.

# 23న ఐటీడీఏలో ప్రజావాణి!!

- దీనిపరిదిలోని గిరిజనలబ్దిదా రులు దరఖాస్తులు చేసుకోవా కవాలి,,,,
- ములుగుకలెక్టర్ కార్యాలయం లో గ్రీవెన్స్ డె వలెనె,,,
- ములుగులోనిర్వహించెది ఈ సారి ఏటూరునాగారంలో,,,
- అందరుకూడ ఇక్కడికిహజరు కావల్సి ఉంటుంది,,,
- అధికారులు,ప్రజాప్రతినిధులు సైతం,,,
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వెల్లడి,,,

**ఏటూరునాగారం క్రైం డిడి9వార్త మార్చి 21**

ఈ నెల 23వ తేదీన సోమవారం ఐటీడీఏ ఏటూరునాగారంలో ప్రజావాణి గిరివాణి (గిరిజన దర్బార్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం కలెక్టరేట్ సమావేశమందిరం లో నిర్వహించెదికాని దీనిని ఈ ఒకసారి ఇక్కడ ఏటూరునాగారంలో ప్రజావాణి కార్య క్రమాన్ని ప్రత్యేకంగా ఈ కార్య క్రమం ఏటూరునాగారంలోని ఐటీడీఏ సమావేశ మంది రంలో ప్రజావాణి గిరివాణి (గిరిజన దర్బార్) నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపా రు.జిల్లాలోని గిరిజనులు, గిరిజనేతరులు ఈ అవకాశాన్ని సద్వినియో గించుకోవాలి తమ అర్జీలను సమర్పించా లని సూచించారు జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సి ఉంటుంది కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఐటిడిఎ కు పీ ఒ లెనందున ప్రజావాణిని ములుగుకు బదులుగా ఐటిడిఏలో నిర్వహించడం జరుగుతుంది,



## రంజాన్ పండుగ వేడుకల్లో మంత్రి సీతక్క

**డి డి 9 వార్త, ములుగు :**

రంజాన్ పండుగ సందర్భంగా ములుగు పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు ఎండీ అఫ్రోజ్ కుటుంబంతో రంజాన్ పండుగ వేడుకల్లో రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క వారి కుటుంబానికి మరియు ములుగు జిల్లాలోని ముస్లిం మైనారిటీల ప్రజలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు మంత్రి సీతక్క వెంట ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్,ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్,ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా గారు, ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతనిప్పుల బిక్ష పతి, కౌన్సిలర్లు ఎండీ కుతుబుద్ధిన్,గుంటొజు పావని నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆశా వర్కర్ల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తా..

- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**సికింద్రాబాద్, మార్చి 21 ( డిడి 9వార్త ):**

కంటోన్మెంట్ ప్రాంతాల ఆశా వర్కర్లు శనివారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను ఆయన కార్యాలయంలో కలసి తమ సమస్యలను వినతి పత్రం ద్వారా తెలియజేశారు.వారి వినతిని పరిశీలించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కరోనా సమయంలో ఆశా వర్కర్లు చూపిన సేవలు మరువలేనివని, ప్రజలు భయాందోళనలకు గురైన వేళ ముందుండి సేవలందించిన వారి కృషి అమూల్యమని పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అన్యాయాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సరిచేస్తుందని, ఇచ్చిన హామీల మేరకు ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరిస్తుందని తెలిపారు. ఈ విషయమై తాను వ్యక్తిగతంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహలతో మాట్లాడుతానని చెప్పారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో యాదమ్మ, కృష్ణవేణి, భాగ్యలక్ష్మి, మీనా, సీఐటీయూ నాయకులు మహేందర్, దశరథ్ తదితరులు ఉన్నారు.



## కాంగ్రెస్ బడ్జెట్ డొల్ల: ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**జనగామ మార్చి 21(డిడి 9వార్త )బ్యూరో**

జనగామ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రభుత్వం కాలం గడుపుతోందే గాని, అమలు కోసం ఖర్చు చేయలేదని ఆరోపించారు. తాజా బడ్జెట్ పూర్తిగా నిరాశపరిచిందని, అభివృద్ధి నిధులు ఎక్కడ ఖర్చు చేశారో ప్రభుత్వం వెల్లడించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ హయాంలో భారీ ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రజలకు ఉపయోగం కల్పించామని తెలిపారు. ప్రస్తుతం కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదని, రైతుబంధు అమలు లోపంతో ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం తగ్గిందని అన్నారు. గానుగపాడు బ్రిడ్జి వంటి ప్రాంతీయ సమస్యలపై పలుమార్లు మంత్రులను అడగాల్సి వస్తోందని అసంతృప్తి వ్యక్తం చేశారు. అసెంబ్లీలో సమస్యలు ప్రస్తావించేందుకు అవకాశాలు లేకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. అలాగే దళిత మహిళ ప్రారంభించిన టీ స్టాల్‌ను తొలగించకుండా చూడాలని అధికారులను కోరారు.




## మా భూమిలో టిడిపి జెండా ఏర్పాటు అన్యాయం – బాధితురాలి ఆవేదన



- స్వంత స్థలాన్ని ఆక్రమించారని ఆరోపణలు
- అధికారుల సహాయం కోరుతున్న సౌందర్య
- తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినా చర్యలు లేవని వాపోయిన బాధితురాలు



**మంగపేట, మార్చి 21డీడీ 9 వార్త**

మా స్వంత భూమిలో టిడిపి పార్టీ జెండా ఏర్పాటు చేసి ఆక్రమణకు పాల్పడుతున్న వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని సాదుల సౌందర్య అధికారులను వేడుకున్నారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం, ఆమె భర్త సాదుల ప్రసాద్ 1992 సంవత్సరంలో ఎక్కటి శేషా రెడ్డి వద్ద నుంచి గంపొని గూడెం మెయిన్ రోడ్డుకు ఆనుకుని ఉన్న సర్వే నంబర్ 143లో మూడు గుంటల స్థలాన్ని కొనుగోలు చేశారు. భర్త మరణానంతరం ఆ భూమిపై కొంతమంది టిడిపి నాయకులు కన్నేశారని, అక్రమంగా ఆక్రమించుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆమె ఆరోపించారు. ఇప్పటికే ఈ విషయంపై మండల తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని, పైగా తనను రకరకాలుగా బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆమె వాపోయారు. తాను మంగపేటలో లేని సమయంలో కొంతమంది టిడిపి నాయకులు తమ ఇంటి స్థలంలో గద్దె నిర్మాణం చేసి జెండా ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ ఘటనపై మండల అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తనకు న్యాయం చేయాలని సౌందర్య విజ్ఞప్తి చేశారు.